## *DEPARTMENT OF NATIONAL SERVICE SCHEME*

**Name of the Program:** CYBER CRIME & DRUG AWARENESS

**Date of the Program:** 27-12-2024

**No. of Students Participated:** 4000

**Brief Report of the Program:**

Awareness Program on "Cyber Crime & Drug Awareness" 26-12-2024. The program initiated of by the NSS unit and Cyber-crime division of NTR district. The programme began ceremoniously at 3.30 P.M. Inaugurated by Dr.K. Appa Rao, Principal, Sri G Srinivasa Reddy, President and Sri S V Rajasekhara Babu IPS, Commissioner Police, NTR Police Commissionerate, Vijayawada, Local Police Officials has participated and brought awareness to all the students of Engineering, Degree and Schools in Mylavaram. Sri S V Rajasekhara Babu IPS, has given one hour speech on different drugs, effect of drug addiction and rehabilitation and who spoke about the impact of drugs on human physiology and psychology. Dr K Appa Rao , Principal who visualized how adolescent children get addicted to drugs while reminding the participants about their responsibility towards bringing in awareness about drug abuse and procedure for de-addiction. Sri G Srinivasa Reddy, President of LBRCT, clearly explained how drug effect human body and also suggested the ways to undergo de-addiction.

**Photos:**



**Sri. G Srinivasa Reddy Garu, President Addressed the gathering**



**Sri Sri S V Rajasekhara Babu, IPS addressing the students to Eradicate Illicit Drugs**



**LBRCE Students educating the students through stage show**






**All the students of Engineering, Degree and Schools in Mylavaram attended**

**Press Clippings:**

BHARAT NEWS

భారత్ న్యూస్

తెలుగు జాతీయ దినపత్రిక

# సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

- విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు
- సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు

మైలవరం, డిసెంబర్ 27 (భారత్ న్యూస్)



విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్వి రాజశేఖర్ బాబు ఉత్తర్వుల మేరకు మైలవరం ఏసిపి వై.ప్రసాద్ రావు ఆధ్వర్యంలో స్థానిక లక్కిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నిర్మూలన పై వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎస్. వి.రాజశేఖర్ బాబు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగిఉండి, తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు.సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని,. టెక్నాలజీని వాడుకొని నేరగాళ్లు డబ్బులు దోచుకుంటున్నారన్నారు. వాట్సాప్, ఫేస్ బుక్, ఇతర యాప్‌లు, లింకులు, ఈ మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని. విద్యార్థులు, యువకులు అనవసర లింక్‌లను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాలు, నష్టాలపై, గుర్తుతెలియని, అపరిచిత వ్యక్తులతో ఫోన్‌కాల్స్, వాట్సాప్, ఫేస్‌బుక్, చాటింగ్‌కు దూరంగా ఉండాలని, ఓటీపీలు వస్తే ఎవరికీ చెప్పవద్దన్నారు.తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దన్నారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూ డదన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు టెక్నాలజీని ఉపయోగించుకుని మంచి ఆలోచన విధానం చేసి సమాజానికి ఏమి ఇస్తే బాగుంటుంది అని ఆలోచిస్తే అద్భుతాలు సృష్టించ వచ్చున్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు.

## డ్రగ్స్? నెట్?వర్క్?ని ధ్వంసం చేసేలా కార్యాచరణ..

గంజాయి సాగు, ఉత్పత్తి, రవాణా, స్మగ్లింగ్, విక్రయం, కొనుగోలు, సేవనం లాంటి అంశాల్లో కఠినంగా వ్యవహరించేలా చర్యలు చేపడుతున్నా మన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాలు, సింథటిక్ డ్రగ్స్ స్మగ్లింగ్?ను ఉక్కుపాదంతో అణచి వేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేసే మన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడేలా మాదకద్రవ్యాల నెట్?వర్క్?ని ధ్వంసం చేసేలా కార్యాచరణ, దర్యాప్తు ను మరింత ముమ్మరం చేశామన్నారు. కార్యక్రమంలో, రూరల్ జోన్ డిసిపి కే ఎం మహేశ్వర రాజు, ట్రైనీ ఐపీఎస్ మనీషా రెడ్డి, ఏసిపి వై ప్రసాద్ రావు, మైలవరం సిఐడి. చంద్రశేఖర్, ఎల్ బి ఆర్ సి కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె అప్పారావు, పోలీసు ఉన్నతాధికారులు, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డైలీ న్యూస్



## సైబర్ క్రైమ్, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన



ఎన్టీఆర్ జిల్లా మైలవరం :మాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలుగు అనర్ధాలు, వాటిని అరికట్టడానికి అవసరమైన జాగ్రత్తల గురించి ప్రజలలో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు పర్యవేక్షణలో మరియు ఆధ్వర్యంలో లక్కిరెడ్డి బాలిరెడ్డి కళాశాల విద్యార్థులు, విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్, సైబర్ సిటిజన్ యాప్, డ్రగ్స్ వంటి అంశాలపై అవగాహన కలిగించడం జరిగింది. సైబర్ నేరాల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంత ముఖ్యమో, సైబర్ నేరాలు జరగకుండా అవగాహన కల్పించడమే సైబర్ సురక్షిత సమాజ నిర్మాణానికి మార్గమని కమిషనర్ వివరించారు. నేను గతంలో ఇంజనీరింగ్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేశాను. మళ్లీ ఇక్కడికి రావడం ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా ఏరోస్పేస్ ల్యాబ్‌ను సందర్శించాను. టెక్నాలజీని పోలీసుల పనిలో సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు.



టెక్నాలజీ విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో సైబర్ నేరాలను అరికట్టడానికి యాప్‌లు, డిజిటల్ సాధనాలు రూపొందించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు తమ జ్ఞానం, సృజనాత్మకతను సమాజానికి ఉపయోగకరంగా మలచాలని ఉద్బోధించారు.యువత డ్రగ్స్ వినియోగం కారణంగా జీవితాలు నాశనం అవుతున్నాయని, ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని కమిషనర్ స్పష్టంగా తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ఈగల్ అనే ప్రత్యేక సంస్థ ఏర్పాటు చేసి, ఉక్కు పాదంతో డ్రగ్స్‌పై దాడి చేపట్టారని అన్నారు.

ప్రతి పాఠశాల, కళాశాల వద్ద ఉదయం, సాయంత్రం డ్రోన్స్ కెమెరాల ద్వారా ఈవ్‌టీజింగ్ నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థినులు అఘాయిత్యాల బారిన పడకుండా వారి భద్రతను పర్యవేక్షించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐ.పి.ఎస్. మనీషా, ఏ.డి.సి.పి. టాస్క్ ఫోర్స్ శ్రీనివాసరావు.మైలవరం ఏ.సి.పి. ప్రసాద రావు, ఇన్స్పెక్టర్లు చంద్ర శేఖర్,గిరిబాబు,కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు, ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వార్తాప్రభ

VARTHA PRABHA 27-12-24-min-2
27 Dec 2024

## సైబర్ క్రైమ్ డ్రగ్ దుర్వినియోగంపై అవగాహన సదస్సు

**మైలవరం,డిసెంబర్ 26 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, మైలవరం నందు ఈ నెల 27 వ తేదీ శుక్రవారం సాయంత్రం 3.00 గంటల నుంచి "సైబర్ క్రైమ్ అండ్ డ్రగ్ దుర్విని యోగంపై అవగాహన సదస్సు నిర్వహించనున్న ట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. అప్పారావు గురువారం ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎస్.వి. రాజశేఖ రబాబు పోలీస్ కమిషనరేట్ విజయవాడ హాజరుకా నున్నట్లు తెలిపారు.సుమారు 3000 మంది విద్యార్థిని విద్యార్థులు మరియు ఇతర కలశాల నుంచి మరో 1000 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు అవుతున్నారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

**Dr. B Siva Hari Prasad**
NSS Programme Officer

**Dr. K.Appa Rao**
Principal